వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 340 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూన్ 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



## న్యూ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు మరియు


# అన్నప్రసాదం ,వస్త్రాలు పంపిణీ

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ( రిటైర్డ్ జడ్జి),
తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి టీపీసీసీ లీగల్ సేల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్స్ స్టేట్ కన్వీనర్ గారు,

హైదరాబాద్- ప్రజా స్వేచ్ఛ

నాగోల్ జైపూర్ కాలనీ విశ్వశాంతి సృష్టి సేవా ట్రస్ట్ జైపూర్ కాలనీ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బద్దం రఘుపతి గౌడ్ గారు వీరి శ్రీమతి బద్దం రాధ గౌడ్ గార్ల స్వర్గీయ బద్దం సృష్టి గౌడ్ కుమారుడు 36 వ సంవత్సర పుట్టిన రోజు వేడుకలు ఘన నివాళులు ఘనంగా జరిగిన శుభ సందర్భంగా కుమారుడు విశాల్ గౌడ్ సుచిత్ర కోడలు విప్రా మహిమాన్విత హితాక్షి మనమరాలు మనుమడు శివాంష్ అల్లుడుగారు చెరుకు వినయ్ కుమార్ గౌడ్ కూతురు చెరుకు శాశ్విత గౌడ్ మరియు తమ్ముడు బద్ధం సంతోష్ గౌడ్ మంగేశ్వరి ఆత్మీయులు మిత్రులు రిటైర్డ్ జడ్జి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి గారు, హైకోర్టు అడ్వకేట్ అమరేందర్ ప్రజాపతి టి పి సి సి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గారు రవిరాజు బ్రదర్స్ గార్లు ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటున్నాము 36 సంవత్సరాలు నిండిన సందర్భంగా బద్దం రఘుపతి గారు లాలన వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నెంబర్ మామిడి రవి న్యూ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ కూడా ఇందులో పండ్లు మరియు కాలనీలో అన్న ప్రసాదం వస్త్రాలు పంచినారు. మనస్ఫూర్తిగా ఆ దేవున్ని ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఎన్నో తన ట్రస్టు ద్వారా చేయాలని కోరుకుంటున్నాము గోవులను రక్షించండి మరియు గోవులకు సేవ చేయండి.

జై గోమాత జై భరతమాత కీ జై.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 340 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూన్ 2025 | వెల : రూ 10/-




# అమెరికా భీకర దాడి

## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలోకి అమెరికా

- ఆపరేషన్ 'మిడ్‌నైట్ హ్యామర్' పేరిట దాడి
- బంకర్ బస్టర్ బాంబులతో బీభత్సకాండ!
- ఫోర్డో సహా 3 అణు కేంద్రాలు ధ్వంసం
- ప్రతీకారానికి పాల్పడితే మరిన్ని దాడులు
- శాంతి కావాలా? విషాదం కావాలా?: ట్రంప్
- మీరు ప్రమాదకర యుద్ధం మొదలుపెట్టారు
- అమెరికాకు శాశ్వత గాయం ఖాయం!
- అగ్రరాజ్యానికి ఇరాన్ ఘాటు హెచ్చరికలు

దుబాయ్,

: అందరూ ఊహించినట్టుగానే ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా యుద్ధరంగంలోకి దిగింది. ఇరాన్ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పి రెండు రోజుల్లో దాడులకు తెగబడింది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలు లక్ష్యంగా బంకర్ బస్టర్ బాంబులతో అమెరికా విరుచుకుపడింది. ఆపరేషన్ 'మిడ్‌నైట్ హ్యామర్' పేరిట ఎంతో పకడ్బందీగా జరిపిన ఈ దాడులను 25 నిమిషాల్లో

-మిగతా 3 లో



# చర్చలతో ఉద్రిక్తతలు తగ్గించుకోండి

## ఇరాన్ అధ్యక్షుడికి మోదీ ఫోన్

న్యూఢిల్లీ

ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా దాడి చేసిన కొన్ని గంటలకే భారత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెస్కియన్‌తో ఆదివారం ఫోన్లో మాట్లాడారు. చర్చలు, దౌత్యం ద్వారా ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. దీనిపై మోదీ సామాజిక మధ్యమాల్లో పోస్ట్ చేస్తూ తాజా ఘర్షణలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రత, సుస్థిరతకు వెంటనే చర్చలు జరపాలని ఇరాన్‌కు సూచించారు.


తీవ్ర ఆందోళనకు గురిచేసింది

ఇరాన్‌పై అమెరికా బలప్రయోగం

-మిగతా 3 లో

# స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు

## మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం



- ఫోన్ ట్యాపింగ్ నిందితులంతా జైలుకే
- బనకచర్ల విషయంలో వెనక్కి తగ్గేదేలే
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



కంఠేశ్వర్

తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్‌లో భాగం పంచుకున్న ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద విలేకరులతో ఆయన

-మిగతా 3 లో



# పన్నేతర ఆదాయంపై దృష్టి సారించండి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- సచివాలయంలో మౌలిక సదుపాయాలు,
- మూలధన సబ్‌కమిటీ సమావేశం

హైదరాబాద్

పన్నేతర ఆదాయాన్ని పెంచడంపై అధికారులు సీరియస్ గా దృష్టి సారించాలని మౌలిక సదుపాయాలు, మూలధన సబ్ కమిటీ చైర్మెన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచి వాలయంలో సబ్ కమిటీ మంత్రి వర్గ ఉప సంఘం భేటీ జరిగింది. అందులో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

-మిగతా 3 లో

# వికసిత్ భారతే లక్ష్యంగా మోడీ పాలన

## జాతీయ రహదారులను అనుసంధానం చేసిన ఘనత మోడీదే

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్
- మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో అడుగడుగునా అవినీతే : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి
- రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ ఆత్మగౌరవానికి దెబ్బ : ఎంపీ ఈటల

హైదరాబాద్

వికసిత్ భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా ప్రధానమంత్రి మోడీ పాలన సాగుతున్నదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ అన్నారు. మోడీ 11 ఏండ్ల పాలన, మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ గెలిచి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్‌లోని




ఇంపీరియల్ గార్డెన్‌లో బీజేపీ సంకల్ప సభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన బన్సల్ మాట్లాడుతూ..వికసిత్ భారత్ నిర్మాణం 2045 నాటికి పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ ఎంపీగా గెలిచి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా

-మిగతా 3 లో

# దోమ సైజులో నిఘా డ్రోన్

- చైనా మరో ఘనత




బీజింగ్-

చైనాలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ (ఎన్‌యుడిటి)కు చెందిన ఓ రోబోటిక్స్ ప్రయోగశాల దోమ పరిమాణంలో ఉన్న ఓ బుల్లి డ్రోన్‌ను తయారుచేసింది. హ్యూమనాయిడ్ మిషన్ల నుంచి కంటికి కనిపించని పరిమాణంలో ఉండే సూక్ష్మ డ్రోన్ల వరకు ప్రయోగశాలలో తయారుచేసిన రోబోలను ఎన్‌యుడిటి పరిశోధకులు చైనా సెంట్రల్ టెలివిజన్‌కు చెందిన సైనిక

-మిగతా 3 లో



# పంచాయతీలకు నిధులివ్వండి

- గ్రామ పంచాయతీల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం
- ఆర్థికభారంతో పంచాయతీ కార్యదర్శుల ఆందోళన
- మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించండి
- మంత్రి సీతక్కకు హరీశ్ లేఖ

హైదరాబాద్,

పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులివ్వకపోవడంతో అభివృద్ధి స్తంభించిపోయిందని, పల్లెల్లో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసిందని మాజీ మంత్రి హరీశ్ ఆవేదన

-మిగతా 3 లో

# తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు



- ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్

తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్

-మిగతా 3 లో

# నేడు రాష్ట్ర క్యాబినెట్ భేటీ.



- స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ

హైదరాబాద్,

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గ భేటీ జరుగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, షెడ్యూల్ ప్రకటనపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. గోదావరి జలాలపై ప్రభుత్వ వ్యూహాన్ని ఖరారు చేస్తారని

-మిగతా 3 లో

# అమెరికా మొదలు పెట్టింది.. మేం ముగింపు ఇస్తాం



న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ
ఇరాన్ లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్ అణు కేంద్రాలపై భారీ దాడులకు పాల్పడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. ఈ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ పశ్చిమాసియాలోని అమెరికా పౌరులు, సైనిక సిబ్బందిని లక్ష్యంగా చేసుకుంటున్నది. ఈ విషయాన్ని ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఈ దాడులను అమెరికా అధ్యక్షుడు ప్రారంభించారని, తాము అంతం చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్ గగనతల నిబంధనలను ఉల్లంఘించి అమెరికా అతిపెద్ద నేరం చేసిందని, ఇకపై అక్కడి వారికి పశ్చిమాసియాలో స్థానం లేదని తెలిపింది. పశ్చిమాసియాలో ఉన్న యూఎస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొంటూ వాటికి సంబంధించిన గ్రాఫిక్స్‌ను మీడియా ఛానెల్ ప్రసారం చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో సహకారంపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని ప్రకటించిన రెండు రోజుల్లోనే ట్రంప్ ఇరాన్‌పై దాడులు చేశారు. అమెరికా భారీ బాంబులు ఫోర్డోపై వేసిందని, ఇరాన్ గగనతలం బయట నుంచే ఈ దాడులు చేశామని బాంబు దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇజ్రాయెల్, అమెరికా చరిత్రలో ఇది చాలా ముఖ్యమైన పరిణామమని తెలిపారు. తమ దాడులతో ఇరాన్ యుద్ధానికి ముగింపు పలకాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు ఇరాన్‌పై దాడులకు ప్రతిగా తాము ఎర్ర సముద్రంలోని అమెరికా నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని హౌతీలు ట్రంప్‌ను హెచ్చరించారు. దాంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.


# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు..

రియాద్‌కు దారి మళ్లింపు




న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ
బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీ కి బయిలుదేరిన ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దాంతో విమానాన్ని రియాద్ కు దారి మళ్లించారు. రియాద్ విమానాశ్రయంలో దిగిన అనంతరం ప్రయాణికులను సేఫ్‌గా బయటికి తీసుకెళ్లారు. ఎయిర్‌పోర్టు భద్రతా సిబ్బంది తనిఖీ చేసి బాంబు లేదని తేల్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. AI-114 నెంబర్ గల ఎయిరిండియా విమానం శనివారం రాత్రి 8.26 గంటలకు బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. ఆ తర్వాత విమానంలో బాంబు పెట్టినట్లు కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ విమానాన్ని అత్యవసరంగా రియాద్‌కు దారి మళ్లించారు. రియాద్ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కాగానే ప్రయాణికులను సురక్షితంగా బయటికి తీసుకెళ్లారు. విమానంలో బాంబు కోసం భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. కానీ అందులో ఎలాంటి బాంబు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులకు రియాద్‌లోని ఓ హోటల్‌లో వసతి ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం విమానం రియాద్‌లోని కింగ్ ఖాలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉంది.

# ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం మధ్యాహ్నం ఇరాన్ అధ్యక్షుడి తో ఫోన్‌లో మాట్లాడారు. ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితిపై వారు చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితిపై మేం వివరంగా చర్చించాం. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇటీవల మరింత తీవ్రం కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాను. ఉద్రిక్తతలను తగ్గించుకునేందుకు ఇరుదేశాలు ప్రయత్నించాలని సూచించాను. ఇరుదేశాల్లో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించడం కోసం చర్చలు, దౌత్య మార్గాల ద్వారా ముందుకు వెళ్లాలని సలహా ఇచ్చాను' అని ప్రధాని వెల్లడించారు. కాగా ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు అంతకంతకే పెరుగుతున్నాయి. ఇవాళ ఇజ్రాయెల్ తరఫున అమెరికా కూడా యుద్ధంలోకి దిగడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. అయితే అమెరికా తమపై ప్రత్యక్ష దాడికి దిగడంపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. తమపై దాడులు చేస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది.

# ట్రంప్‌ను నోబెల్ పురస్కారానికి సిఫారసు చేసిన పాక్..

-తీవ్రస్థాయిలో స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ



న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి పురస్కారానికి పాకిస్తాన్ సిఫారసు చేయడంపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య వివాదంలో అమెరికా ప్రవేశించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పాకిస్తాన్ ట్రంప్‌ను శాంతి పురస్కారానికి సిఫారు చేసింది అందుకేనా? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడితో భోజనం చేసింది అందుకేనా? ఈరోజు అవన్నీ బహిర్గతమయ్యాయి' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి చేయడాన్ని ఖండించారు. ఇది అంతర్జాతీయ చట్టం, యూఎన్ చార్టర్‌ను ఉల్లంఘించడమేనన్నారు. ఇలా చేయడం ద్వారా రాబోయే ఐదేళ్లలో ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారుతుందని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానన్నారు. ప్రస్తుతం చాలా గల్ఫ్ దేశాలు సైతం తమకు అణ్వాయుధ సామర్థ్యం అవసరమని భావిస్తాయన్నారు. 16 మిలియన్లకుపైగా భారతీయులు గల్ఫ్, మధ్యప్రాశ్చంలో నివసిస్తున్నారని మనం గుర్తుంచుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో యుద్ధం జరిగితే.. దురదృష్టవశాత్తు అది జరిగే అవకాశం ఉందని.. అది అక్కడ నివసిస్తున్న భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ అరబ్ దేశాలు, గల్ఫ్ దేశాలన్నింటిలో భారతీయ కంపెనీల పెట్టుబడులు, విదేశీ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఈ ప్రాంతం నుంచే వస్తాయన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనేది కేవలం పుకారేనన్నారు. అమెరికా చేసిన ఈ దాడి పాలస్తీనియన్లను ఊచకోత కోయబోతున్న నెతన్యాహుకు సహాయపడిందని అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు. గాజాలో జాతి విధ్వంసం జరుగుతోందని.. అమెరికా దాని గురించి ఆందోళన చెందడం లేదని.. ఇజ్రాయెల్ ప్రభుత్వ నేరాలను దాచడమే అమెరికా విధానమన్నారు. గాజాలో జరుగుతున్నది జాతి విధ్వంసం గురించి ఎవరూ మాట్లాడడం లేదని.. ఇజ్రాయెల్‌లో ఎన్ని అణు నిల్వలు ఉన్నాయో ఎవరూ ఎందుకు అడగడం లేదు? ప్రశ్నించారు. అమెరికా ఇక్కడితోనే ఆగదని.. తన మాటలను గుర్తించాలన్నారు. రాబోయే ఐదు పదేళ్లలో ఇరాన్ సైతం ఇదే చేస్తుందని.. ఇతర దేశాలు సహాయం అందిస్తాయన్నారు. అణుబాంబులు, అణ్వాయుధాలు కలిగి ఉండడం ఇజ్రాయెల్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక నిరోధకమని ఇప్పుడు గ్రహించిందని.. అంతర్జాతీయ చట్టాన్ని, యూఎన్ చార్టర్‌ను ఉల్లంఘించే అమెరికా ఈ ఏకపక్ష బాంబు దాడిని భారత ప్రభుత్వం ఖండిస్తుందని తాను

# ఇరాన్‌లో ఇంకా 700 మంది కశ్మీరీ విద్యార్థులు



న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ
జమ్మూకశ్మీర్‌కు చెందిన 700 మందికిపైగా విద్యార్థులు ఇరాన్‌లోని టెహ్రాన్, కెర్మాన్, గిలాన్, షిరాజ్, అరాక్ వంటి పలు ప్రాంతాల్లో ఇంకా చిక్కుకుపోయి ఉన్నారని, వారిని వెనక్కి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జమ్మూకశ్మీర్ విద్యార్థుల సంఘం తెలిపింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి అక్కడి నుంచి స్వదేశానికి తీసుకురావాల్సి ఉందని పేర్కొంది. వారి భద్రత, సకాలంలో తరలింపు కోసం తాము విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపింది. ప్రస్తుతం విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని తల్లిదండ్రులకు తాము హామీ ఇస్తున్నట్టు సంఘం ప్రతినిధులు తెలిపారు. గాయపడిన ఇద్దరు విద్యార్థులను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించామని, రాబోయే రెండు రోజుల్లో వారిని స్వదేశానికి పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని కూడా వారు తెలిపారు. చిక్కుకుపోయిన ప్రతి విద్యార్థి క్షేమం తమకు ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరే వరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూనే ఉంటామని పేర్కొన్నారు. ఈ విషయంపై ఇరాన్ రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్, మహమ్మద్ జవాద్ హొస్సేనీ మాట్లాడుతూ భారతీయులను తాము తమ సొంత ప్రజల్లా భావిస్తామని, తమ గగనతలం మూసివేసినప్పటికీ భారతీయ పౌరుల సురక్షిత ప్రయాణం కోసం దానిని తెరిచేందుకు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. టెహ్రాన్ తమ గగనతలాన్ని తెరవడంతో శుక్రవారం రాత్రి, శనివారం ఇరాన్ నుంచి దాదాపు 1000 మంది విద్యార్థులతో కూడిన విమానాలు ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యాయి. 'ఆపరేషన్ సింధు' ద్వారా మిగిలిన విద్యార్థులను కూడా త్వరలోనే స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది.


# ఐటీ ఉద్యోగినిపై జెప్టో డెలవరీ బాయ్ అత్యాచారయత్నం



చెన్నై ప్రజా స్వేచ్ఛ
ఐటీ ఉద్యోగినిపై జెప్టో డెలవరీ బాయ్ అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటన తమిళనాడులోని చెన్నై సిటీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చెన్నైలోని కుబేరన్ నగర్ ప్రాంతానికి చెందిన ఉద్యోగిని జెప్టోలో ఇంటికి కావాల్సిన సరుకులు ఆర్డర్ చేసింది. మహిళ ఆర్డర్ చేసిన వస్తువులను గోపినాథ్ డెలవరీ చేయడానికి వచ్చాడు. తన సెల్‌ఫోన్‌లో చార్జింగ్ లేదని, కాసేపు చార్జింగ్ పెట్టాలని కోరడంతో డెలవరీబారుని ఇంట్లోనికి అనుమతించింది. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం గమనించిన డెలివరీ బారు..యువతిని బలవంతం చేసే ప్రయత్నం చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన యువతి బిగ్గరగా కేకలు వేయడంతో.. నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు డెలివరీ బాయ్ ను అరెస్ట్ చేశారు. బాధితురాలు జరిగిన విషయాన్ని జెప్టో సంస్థకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ, సంస్థ తగిన చర్యలు తీసుకోలేదని, దీనిపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఇజ్రాయిల్‌కు ఆయుధాలు విక్రయించొద్దు

- లండన్ వీధుల్లో కదం తొక్కిన ప్రజలు
- వేలాది మందితో మార్చ్




లండన్ ప్రజా స్వేచ్ఛ
గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హోమానికి వ్యతిరేకంగా లండన్‌లో ప్రజలు ఎలుగెత్తారు. పాలస్తీనాకు మద్దతుగా వేలాది మంది మార్చ్ నిర్వహించారు. ఇజ్రాయిల్ నరమేధాన్ని ఖండించారు. పాలస్తీనాలో అక్రమణలకు ఇజ్రాయిల్ ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. అలాగే ఇరాన్‌పై దాడులను కూడా ఇజ్రాయిల్ ఆపాలని డిమాండ్ చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు కారణమవుతున్న ఇజ్రాయిల్‌కు ఆయుధాలు విక్రయించడం ఆపాలని బ్రిటన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బ్రిటన్ ప్రధాని చేతులు రక్తంతో తడిసాయని నినాదాలు చేశారు. బ్యానర్లు ప్రదర్శించారు. 'నేషనల్ మార్చ్ ఫర్ పాలస్తీనా' పేరుతో నిర్వహించిన ఈ ర్యాలీలో వేలాది మంది పాల్గొన్నారు. సెంట్రల్ లండన్‌లోని బ్రిటీష్ మ్యూజియంకు సమీపంలోని రస్సెల్ స్క్వేర్ నుంచి బ్రిటీష్ పార్లమెంట్‌కు అనుకొని ఉన్న వీధి వరకూ ఈ ర్యాలీ జరిగింది. ఈ వీధిలోనే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, ఇతర ప్రముఖుల నివాసాలు ఉన్నాయి. దాదాపు నాలుగు గంటల పాటు ఈ ర్యాలీ జరిగింది. ఇజ్రాయిల్‌కు ఆయుధాలు విక్రయిస్తున్నందుకు, గాజాలో ఇజ్రాయిల్ హత్యాకాండను ఆపడానికి తక్షణ చర్యలు తీసుకోనందుకు బ్రిటన్ ప్రధాని చేతులు రక్తంతో తడిసాయని ప్లకార్డులు ప్రదర్శించారు. 'ప్రధాని.. మీరు.. సిగ్గుపడాలి' అని బిగ్గరగా నినాదాలు చేశారు.

# పలు మార్గాల్లో విమానాలు రద్దు.. కుదింపు..




న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
ఎయిర్ ఇండియా పలు మార్గాల్లో విమానాలను కుదిస్తున్నట్లు ప్రకటించింది. జులై 15 వరకు వరకు అమలులో ఉంటుందని పేర్కొంది. ఆపరేషనల్ స్టెబిలిటీతో పాటు చివరి నిమిషంలో ఎదురయ్యే ఇబ్బందుల నుంచి ప్రయాణికులను రక్షించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో ఎయిర్ ఇండియా మూడు రూట్లలో మొత్తం సేవలను నిలిపివేసింది. మరో 19 రూట్లలో విమానాల సంఖ్యను భారీగా తగ్గించింది. ఈ మార్పులు ఉన్నప్పటికీ ఎయిర్ ఇండియా నారోబాడీలో రోజుకు దాదాపు 600 విమానాలను నడపనున్నది. ఈ నిర్ణయంతో 120 దేశీయ, స్వల్ప-దూర అంతర్జాతీయ మార్గాల్లో నడిచే విమానాలు ప్రభావితం కానున్నది. బెంగళూరు - సింగపూర్ (ఎఐ 2392/2393), పుణే - సింగపూర్ (ఎఐ 2111/2110), ముంబయి - బాగ్డోగ్రా (ఎఐ 551/552) విమానాలను జులై 15 వరకు సస్పెండ్ చేసినట్లు పేర్కొంది.

# స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో కోట్ల రూపాయలు నీళ్లల్లో పోసి నాసిరకం పనులు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల విషయంలో కీలకమైన బనకచర్ల విషయంలో వెనక్కి తగ్గేదేలేదన్నారు. నాయకులు, పారిశ్రామిక వేత్తలు, జడ్జీలు, సినీతారలు, బడా నాయకుల ఫోన్లు 650 ట్యాప్ చేసిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనని విమర్శించారు. ట్యాప్ అయిన 650 మంది పేర్లు బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని, సిట్‌ను కోరారు. ట్యాప్ అయిన వారంతా స్వచ్ఛందంగా విచారణకు హాజరు కావాలన్నారు. కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు భావిస్తున్నామని తెలిపారు. దేశ చరిత్రలోనే అతి పెద్ద నేరం ఫోన్ ట్యాపింగ్ అని, అందులో భాగం పంచుకున్న ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణపై నమ్మకం లేదన్న కేంద్ర మంత్రి బండి సంజరు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణపై నమ్మకం లేదన్న బండి వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఇలాంటి వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనమని తెలిపారు.సిట్‌పై అభ్యంతరాలు ఉంటే ముందుగా సహకరించాలని కోరారు.

## చర్చలతో ఉద్రిక్తతలు తగ్గించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆందోళనకు గురిచేసింది. చూస్తుంటే ఇది వేగంగా నియంత్రణ కోల్పోయేలా కనిపిస్తున్నది. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని సభ్యదేశాలకు పిలుపునిస్తున్నాను. దీనికి సైనిక పరిష్కారం లేదు.. ఉన్నదల్లా దౌత్య మార్గం ఒక్కటే.

–ఆంటోనియో గుటెరస్, ఐరాస సెక్రటరీ జనరల్

**ఇది బాధ్యతా రాహిత్యం**


ఒక సార్వభౌమ దేశాన్ని క్షిపణి, బాంబు దాడులతో భయపెట్టాలనుకోవడం బాధ్యతారహిత నిర్ణయం. దాని వెనుక ఎలాంటి వాదన ఉన్నా అది సమర్థనీయం కాదు. ఇది అంతర్జాతీయ చట్టాన్ని, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను, ఐరాస భద్రతామండలి తీర్మానాన్ని తీవ్రంగా ఉల్లంఘిస్తుంది. అమెరికా దాడి మధ్యప్రాచ్యంలో సంఘర్షణ ప్రమాదాన్ని మరింత పెంచింది. ఉద్రిక్తతలకు ముగింపు పలికి రాజకీయ, దౌత్యపరంగా పరిస్థితులు పునరుద్ధరించడానికి ప్రయత్నం చేయాలి.

–రష్యా

**అమెరికా దాడులు ప్రమాదకరమైన మలుపు**

పశ్చిమాసియాలో సైనిక జోక్యం తరచూ దీర్ఘకాలిక సంఘర్షణలు, ప్రాంతీయ అస్థిరత సహా ఊహించని పరిణామాలకు దారితీస్తుందని చరిత్ర పదేపదే నిరూపించింది. 2003లో ఇరాక్‌పై అమెరికా దాడే అందుకు ఉదాహరణ. సైనిక చర్య కంటే కూర్చుని మాట్లాడుకోవడం ద్వారానే మధ్యప్రాచ్యంలో స్థిరత్వం సిద్ధిస్తుంది.

## దోమ సైజులో నిఘా డ్రోన్



(మొదటి పేజీ తరువాయి)

చానల్‌లో ఇటీవల ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దోమంత సైజులో ఉన్న ఓ సూక్ష్మ డ్రోన్ కూడా ప్రదర్శించారు. ఎన్‌యుడిటికి చెందిన ఒక విద్యార్థి తన చేతివేళ్లలో ఉంచుకుని ఈ బుల్లి డ్రోన్‌ను వీక్షకులకు చూపిస్తూ.. ఈ తరహా మైక్రో డ్రోన్లు యుద్ధ రంగంలో శత్రువులకు సంబంధించిన సైనిక రహస్యాలను చిత్రీకరించి, తీసుకువస్తాయని చెప్పాడు.

## నేడు రాష్ట్ర క్యాబినెట్ భేటీ.



(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తున్నది.ఏపీ సీఎం చంద్రబాబునాయుడును చర్చలకు ఆహ్వానించే అంశంపైనా చర్చిస్తారని సమాచారం. అలాగే సంక్షేమ పథకాలకు నిధుల సమీకరణపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిసింది.

# అమెరికా భీకర దాడి

(మొదటి పేజీ తరువాయి)

ముగించింది. సుమారు 125 యుద్ధ విమానాలు, ఏడు బీ–2 స్టెల్త్ బాంబర్లతో దాడి చేసింది. జలాంతర్గామి నుంచి ప్రయోగించిన స్టెల్త్ బాంబర్లు రెండు అణు కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులను జారవిడువగా, మరో అణు కేంద్రంపై క్షిపణులతో దాడికి పాల్పడింది. బంకర్ బస్టర్ బాంబులు భూగర్భంలోని బంకర్లలోకి చొచ్చుకుపోయి అణు కేంద్రాలను ధ్వంసం చేశాయి.ఫోర్డో ధ్వంసం దాడుల అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో దేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇరాన్‌లోని కీలకమైన అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశామని ప్రకటించారు. ‘అయితే శాంతి నెలకొంటుంది లేదా ఇరాన్‌కు విషాదం మిగులుతుంది’ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా చట్టసభల అనుమతి లేకుండానే ట్రంప్ ఇరాన్‌పై దాడులకు అనుమతినిచ్చారు. గత తొమ్మిది రోజులుగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా తన దాడులను కొనసాగిస్తుందా లేదా అన్నది స్పష్టం కాలేదు. అమెరికా దళాలపై టెహ్రాన్ ప్రతీకారానికి పాల్పడితే మరిన్ని దాడులు జరుపుతామని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌లో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉన్న ఫోర్డో అణుశుద్ధి కేంద్రాన్ని సంపూర్ణంగా ధ్వంసం చేశామని చెప్పారు. దానిపై ఆరు బంకర్ బస్టర్ బాంబులను వేశామని తెలిపారు. ఇస్ఫహాన్, నతాంజ్‌పై తమ జలాంతర్గామి దాదాపు 440 మైళ్ల దూరం నుంచి 30 తోమహాక్ క్షిపణులను ప్రయోగించిందని చెప్పారు. బంకర్ బస్టర్ బాంబులు ఆరింటిని ఉపయోగించామని తెలిపారు. తమ యుద్ధ విమానాలన్నీ ఇరాన్ గగనతలం నుంచి వెలుపలికి వచ్చేశాయని అన్నారు. ‘ఇది అమెరికా, ఇజ్రాయెల్‌తోపాటు ప్రపంచానికి చారిత్రక సమయం. ఇప్పుడైనా ఇరాన్ ఈ యుద్ధానికి ముగింపు పలికేందుకు అంగీకరించాలి’ అని తన ట్రంప్ వ్యాఖ్యానించారు.

# పన్నేతర ఆదాయంపై దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పన్నేతర ఆదాయంతో పాటు కేంద్ర నిధులను కూడా సాధిం చుకోవాలని చెప్పారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్ల విలువైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్టు వివరించారు. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలకు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువ అందుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇక నుంచి అన్ని శాఖలకూ నిధులు సమానంగా పంచేలా చూడాలని సూచించారు. శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించాలనీ, అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నియోజక వర్గాల్లో పెండింగ్‌లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. పబ్లిక్ ఇంట్రస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పని చేయాలని సూచించారు. రేషనలైజేషన్ మేరకు పనులను పూర్తి చేయాలనీ, స్పిల్ ఓవర్ వర్క్స్ కూడా ప్రయారిటీ మేరకు పూర్తిచేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకెళ్తుందని చెప్పారు. రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ భారతే లక్ష్యంగా మోడీ పాలన

(మొదటి పేజీ తరువాయి)



శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..దేశాభివృద్ధికి రవాణా రంగం కీలకమని భావించి జాతీయ రహదారులను అనుసంధానం చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. యూపీఏ ప్రభుత్వంలో ఏ వార్త చూసినా కుంభకోణాలు, అవినీతిపై వార్తలు వచ్చేవని గుర్తుచేశారు. అందుకే మన్మోహన్‌సింగ్‌ను దింపి ప్రజలకు మోడీకి పట్టం గట్టారన్నారు. 11 ఏండ్ల పాలనలో మోడీ పాలనపై ఒక్క అవినీతి మచ్చ కూడా లేదని చెప్పారు. తెలంగాణలో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఒక్క రైల్వే స్టేషన్ కూడా అభివృద్ధి కాలేదనీ, మోడీ పాలనలో 40 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతుల్లో బలైందని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..మోడీ గొప్ప విజనరీ, స్మితప్రజ్ఞ ఉన్న నేత అని కొనియాడారు. పదవులు ఎల్లకాలం ఉండవనీ, మానవసంబంధాలే ముఖ్యమని నొక్కి చెప్పారు. రేవంత్ వల్ల తెలంగాణ ఆతగౌరవం దెబ్బతిన్నదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే నిధులతోనే రాష్ట్రంలో అనేక పనులు, పథకాలు నడుస్తున్నాయని వివరించారు. కనీస ఆలోచన లేకుండా హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి నిర్ణయాలను రేవంత్‌రెడ్డి సర్కారు తీసుకున్నదనీ, దీనివల్ల పేద కుటుంబాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నాయని వాపోయారు. వాటికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడ్డారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయిం దన్నారు. ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లా డుతూ..రాహుల్‌గాంధీ కుటుంబం నుంచి ముగ్గురు ప్రధానులయ్యారు గదా వారు కులగణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కులగణన చేయబోయే ఘనత మోడీకే దక్కుతుందన్నారు. సభలో బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి అభరుపాటిల్, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు, బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, శాసనమండలి పక్ష నేత ఏవీఎన్.రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ, బీజేపీ సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మాజీ ఎంపీ సీతారాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)



భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.సోమవారం మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, వరంగల్, కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా తల్లాడలో 7.3 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

## పంచాయతీలకు నిధులివ్వండి

(మొదటి పేజీ తరువాయి)



వ్యక్తంచేశారు. గ్రామాలకు నిధులు విడుదల చేయాలని, మాజీ సర్పంచులు, కార్యదర్శుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, పరిష్కారాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక)కు హరీశ్ ఆదివారం లేఖ రాశారు. గ్రామాల సమగ్రాభివృద్ధిలో భాగంగా 2019లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని గుర్తుచేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారని తెలిపారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధుల మంజూరు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారుల కృషివల్ల తెలంగాణ పల్లెలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు భిన్నంగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు.

## సంపాదకీయం

# ఫోన్ ట్రాప్‌లో పడేదెవరో..?

తెలంగాణలో చోటుచేసుకున్న టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాక రేపుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీనిపై దర్యాప్తు చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉప ఎన్నిక అయినా, సాధారణ ఎన్నికలైనా ప్రత్యర్థులను కట్టడి చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా వాడుకుంది. ఫోన్లు దొంగచాటుగా వినడం తీవ్ర నేరమన్న విషయం మరచి విచ్చలవిడిగా వందల మంది ఫోన్ సంభాషణలను విన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందినవారు కూడా బాధితులుగా మిగిలారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే కేసీఆర్ ఒకప్పుడు హరీశ్‌రావ్, ఈటల రాజేందర్‌లను పక్కన పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను శాసించడానికి కూడా కేసీఆర్ ఈ అస్త్రాన్నే ఎంచుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా 2019 ఎన్నికల్లో ఆయనకు హైదరాబాద్ నుంచి నిధులు అందకుండా కట్టడి చేశారు. షర్మిల ఫోన్లతో పాటు ఆమె అనుయాయుల ఫోన్లను ట్యాప్ చేసి తన ఆప్త మిత్రుడైన జగన్‌రెడ్డికి ఆ వివరాలు అందించారు. దీంతో ఆ ఇరువురి మధ్య ఏర్పడిన బంధం ఫెవికాల్ కంటే దృఢమైనదని రుజువైంది. రక్తసంబంధం కంటే కేసీఆర్ -జగన్ మధ్య బంధమే బలమైనదని షర్మిల సైతం వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడటం ద్వారా ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇరికించిన కేసీఆర్.. అప్పటి నుంచే ట్యాపింగ్ రుచి మరిగారు. ఇందుకోసం ప్రభాకరరావు, రాధాకిషన్‌రావు వంటి అధికారులను వాడుకున్నారు. పాపం పండుతుంది అంటారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ పాపం పండుతోంది. ఈ వ్యవహారంలో దర్యాప్తు సజావుగా పూర్తయితే ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి కూడా ఇరుక్కుపోతారు. రికార్డు చేసిన తన వాయిస్‌ను తన చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి తనకే వినిపించారని షర్మిల చెప్పుకొచ్చారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డి కోసం కేసీఆర్ ట్యాపింగ్ చేయించారని అర్థమవుతోంది. టెలిఫోన్ ట్యాపింగ్ అనేది ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది. అందుకే ప్రజలు కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు. అయితే తెలంగాణలో హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేయించడం ద్వారా కేసీఆర్ ప్రభుత్వం సరికొత్త రికార్డులు సృష్టించింది.

### 'దొంగ చెవుల'కు చెక్!

మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా వ్యక్తిగత గోప్యత మౌలిక హక్కు. ఇప్పుడు ప్రభుత్వాలే ఈ హక్కును హరిస్తున్నాయి. నియమ నిబంధనలు పాటించకుండా ఫోన్ ట్యాపింగ్ చేయడం తీవ్ర నేరంగా ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం పేర్కొంటోంది. ప్రజల భద్రత, అంతర్గత శాంతిభద్రతలు వంటి కారణాలతో ఈ చట్టం ద్వారా ఫోన్లు ట్యాప్ చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమించింది. కాల క్రమంలో అధికారంలో ఉన్నవాళ్లు రాజకీయ ప్రత్యర్థుల కదలికలు, వ్యూహాలు తెలుసుకోవడానికి ట్యాపింగ్ చేయించారు. ఈ క్రమంలోనే 1988లో కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న రామకృష్ణ హెగ్డేపై తమ రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాప్ చేయించారన్న ఆరోపణలు వచ్చాయి. ఇందులో నిజం ఉండటంతో రామకృష్ణ హెగ్డే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. నీరా రాడియా టేపుల వ్యవహారం కూడా సంచలనం అయింది. ఈ నేపథ్యంలోనే టెలిఫోన్ ట్యాపింగ్ అనేది వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. హోం శాఖ కార్యదర్శి అనుమతితోనే ట్యాపింగ్ జరగాలని, ట్యాపింగ్ ఆర్డర్‌కు రివ్యూ కమిటీ ఆమోదం కూడా ఉండాలని, ట్యాపింగ్ 60 రోజులకు మించి చేయకూడదని, రికార్డులు సక్రమంగా ఉండాలని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టంచేసింది. చట్టపరంగా ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతించే అధికారం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కొద్ది సంస్థలకు మాత్రమే ఉంది. ఇంటెలిజెన్స్ బ్యూరో, రా, సీబీఐ, ఎన్ఐఏ, ఐటీ, ఢిల్లీ పోలీస్ కమిషనర్ తదితరులకే అధికారం ఉంది. రాష్ట్ర స్థాయిలో ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే హోం శాఖ కార్యదర్శి అనుమతి తప్పనిసరి. తెలంగాణలో జరిగిన ట్యాపింగ్ విషయానికి వస్తే ఇక్కడ నియమ నిబంధనలను తుంగలో తొక్కారు. నక్సలైట్ల పేరిట ఎవరి ఫోన్లనుబడితే వారి ఫోన్లను ట్యాప్ చేశారు. డీజీపీ స్థాయి అధికారి సైతం స్వేచ్ఛగా ఫోన్లో మాట్లాడలేని పరిస్థితి కల్పించారు. జగన్ పాలనలో కూడా ఇలాగే సాగింది. సొంత పార్టీలకు చెందిన కీలక నాయకులపై కూడా నిఘా పెట్టించారు.

# నేడు క్యాబినెట్ భేటీ

**బనకచర్ల నీటి వివాదం, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై కీలక చర్చ**



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు సచివాలయంలో క్యాబినెట్ భేటీ కానుంది. బనకచర్ల నీటి వివాదం, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై ప్రధానంగా చర్చించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందన్న ఆందోళన నేపథ్యంలో ఈ క్యాబినెట్ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే%% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రకటించేందుకు క్యాబినెట్ సమావేశం నిర్వహిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ముందున్న ప్రధాన కర్తవ్యం స్థానిక సంస్థల ఎన్నికలే. అయితే ఎన్నికలకు వెళ్లే ముందు అసలు క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలా ఉన్నాయో, ప్రభుత్వ పథకాలపై లబ్దిదారుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాలను ఆ జిల్లాల ఇన్‌చార్జి మంత్రుల ద్వారా సీఎం తెలుసుకునే అవకాశం ఉన్నది. తొమ్మిది రోజుల్లో రైతుభరోసా పూర్తి చేస్తామంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విధంగానే ఆ ప్రక్రియ పూర్తి కావొస్తున్నది. దీంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు, బేస్ మెంట్ లెవల్ పూర్తయిన ఇండ్లకు నిధుల విడుదల వంటి అంశాలపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. వీటన్నింటిపై ఇన్‌చార్జి మంత్రులు జిల్లాల్లోని ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్షలు నిర్వహించారు. దీంతోపాటు మంత్రుల క్షేత్రస్థాయి పరిశీలనాంశాలనూ క్యాబినెట్‌లో ప్రస్తావించనున్నారు. వీటన్నింటి ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చే అవకాశం ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

### సీఎం రేవంత్‌తో డాక్టర్ నోరి దత్తాత్రేయుడు భేటీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రముఖ క్యాన్సర్ వైద్యులు, పద్మశ్రీ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. విద్య, వైద్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రంలో క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి తాను అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు సీఎంకు హామీ ఇచ్చారు.

# డీఎన్ఏ నమూనాలు సరిపోలడం లేదు..

**బాధిత కుటుంబాల్లో వేదన**
**231 మృతదేహాల గుర్తింపు..**



**అహ్మదాబాద్ -ప్రజా స్వేచ్ఛ**
అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన వారి గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు 231 మృతదేహాలను గుర్తించగా.. మరికొందరి డీఎన్ఏ నమూనాలు సరిపోలడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో మిగతా రక్త సంబంధీకుల నమూనాలు ఇవ్వాలని ఎనిమిది కుటుంబాలకు సూచించినట్లు తెలిపారు. డీఎన్ఏ సరిపోలితేనే మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేయడం, పదిరోజులు గడిచినా తమవారి మృతదేహాలు ఇంకా అందకపోవడంతో కొన్ని కుటుంబాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. "సాధారణంగా తండ్రి లేదా కుమారుడు/కుమార్తె నమూనాలు తీసుకుంటాం. డీఎన్ఏతో సరిపోలని పక్షంలో మరో బంధువు/రక్త సంబంధీకుల నమూనాలు ఇవ్వాలని అడుగుతాం. గతంలో ఒక తోబుట్టువు నమూనా ఇచ్చినట్లయితే, ఇప్పుడు మరొకరి డీఎన్ఏ నమూనా ఇవ్వాలని బాధిత కుటుంబాలను అడుగుతున్నాం. చాలా కేసుల్లో తోబుట్టువుల నమూనాలు సరిపోలుతున్నాయి" అని అహ్మదాబాద్ ప్రభుత్వాస్పత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, ఎనిమిది కుటుంబాల నమూనాలు సరిపోలలేదని, దీంతో మరొకరి నమూనాలను ఇవ్వాలని కోరామన్నారు.

### 231 మృతదేహాల గుర్తింపు..

విమాన ప్రమాదంలో మరణించిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్ష ఒక్కటే మార్గమని పేర్కొన్న అధికారులు శుక్రవారం నాటికి 231 మృతదేహాలను గుర్తించామన్నారు. వీటిలో 210 మృతదేహాలను వారి కుటుంబీకులకు అందజేసినట్టు తెలిపారు. డీఎన్ఏ సరిపోల్చే ప్రక్రియ అత్యంత సున్నితమైందని, వీటిలో చట్టపరమైన అంశాలు ఇమిడి ఉంటాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు. అందుకే అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని, బాధిత కుటుంబాలకు మృతదేహాలు అందించేందుకు అన్ని విభాగాలు తీవ్ర కృషి చేస్తున్నాయన్నారు.

# బలప్రయోగంతోనే శాంతి!

**-నిరూపించిన డొనాల్డ్ ట్రంప్**
**-అమెరికా అధ్యక్షుడిపై నెతన్యాహు ప్రశంసలు**




**జెరూసలేం-ప్రజా స్వేచ్ఛ**
ఇరాన్‌లోని అణు కేంద్రాలపై దాడికి అమెరికా అధ్యక్షుడు ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రశంసించారు. ట్రంప్ చర్య 'బలప్రయోగంతోనే శాంతి' నెలకొంటుందన్న అంశాన్ని వెల్లడించిందని, భవిష్యత్తులో పశ్చిమాసియాలో శాంతికి, శ్రేయస్సుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మీ ధర్మబద్ధమైన నిర్ణయం చరిత్రను మారుస్తుంది అని వ్యాఖ్యానించారు.రైజింగ్ లయన్ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్ ఎన్నో అద్భుతాలు చేసిందని, కానీ అమెరికా తన చర్యలతో అజేయంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ దేశమూ చేయలేని పనిని అమెరికా చేసిందని కొనియాడారు. అత్యంత ప్రమాదకరమైన పాలకులను, అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలను నిలువరించిన ట్రంప్‌ను చరిత్ర జ్ఞాపకముంచుకొంటుందని వ్యాఖ్యానించారు. బలప్రయోగం ద్వారానే శాంతి అని తాను, ట్రంప్ తరచుగా చెప్పేవారిమని నెతన్యాహు గుర్తుచేశారు.

# అమెరికాకు ఇరాన్ మంత్రి వార్నింగ్




**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**
ఫోర్డో సహా తమ దేశంలోని మూడు అణుకేంద్రాలపై దాడులు చేయడం ద్వారా అమెరికా తీవ్రమైన నేరానికి పాల్పడిందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరోపించారు. తాము శాంతియుతంగా ఏర్పాటు చేసుకుంటున్న అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేయడాన్ని ఆయన ఖండించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి దాడులు చేసిన అమెరికాకు తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. ఈ దాడులకు ప్రతీకారంగా తాము చేయబోయే గాయం అమెరికాకు శాశ్వతంగా గుర్తుండిపోతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా ఇలా నేరపూరితంగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇటువంటి నేరపూరిత ప్రవర్తన ఉన్న అగ్రరాజ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐరాసలోని సభ్యులకు అబ్బాస్ సూచించారు. యూఎన్ చార్టర్ ప్రకారం.. ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటూ ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. అమెరికా ప్రవర్తనను ఖడించాలని ప్రపంచ దేశాలకు అబ్బాస్ పిలుపునిచ్చారు.

# వచ్చే వారమే స్థానిక షెడ్యూల్?

## ఎన్నికల సన్నాహాల్లో బిజీగా తెలంగాణ ఎస్ఈసీ..!!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-రేపటి క్యాబినెట్ భేటీలో అదే ప్రధాన ఎంజెండా..!**

**-రైతుభరోసా నిధుల జమ పూర్తయిన వెంటనే అధికారిక నోటిఫికేషన్ విడుదల**

హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగనున్నదా.వచ్చే వారంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడనున్నదా? అంటే అవుననే అంటున్నాయి అత్యంత విశ్వసనీయవర్గాలు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే మంత్రులతో జరిగిన సమావేశాల్లోనూ ఎన్నికల సన్నాహాలపై ఆదేశాలు జారీచేసినట్టు తెలిసింది. అనవసర ప్రకటనలు లేకుండా, పూర్తిస్థాయిలో సిద్ధమవ్వాలని సూచించినట్టు సమాచారం. గ్రామ పంచాయతీలు సహా మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. రైతుభరోసా పథకం కింద నిధులు జమచేసే ప్రక్రియ పూర్తయిన వెంటనే అధికారిక నోటిఫికేషన్ వెలువడనున్నట్టు సమాచారం. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థికసాయం అందించి గ్రామీణ ఓటర్ల మద్దతు పొందాలని చూస్తున్నట్టు తెలిసింది. అందుకే గత వేసవిలో మూడెకరాలకే రైతు భరోసా నిధులను విడుదల చేసిన రేవంత్‌రెడ్డి సర్కారు.. గ్రామీణ ఓటర్ల కోసం ఇప్పుడు అందరికీ వేయాలని భావిస్తున్నది.సోమవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతుభరోసా నిధుల విడుదల, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ అంశాలే ప్రధాన ఎజెండా చర్చించనున్నట్టు తెలిసింది. రాజీవ్ యువవికాసం పథకం వాయిదా పడిన నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా పథకాలు తమను గట్టెక్కిస్తాయని కాంగ్రెస్ సర్కారు ఆశతో ముందుకు సాగుతున్నది. ఈ నేపథ్యంలోనే ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.

**-రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో కేసు**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల అంశంపై ఇప్పటికే సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ ఉన్నది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని సర్కారు భావిస్తున్నట్టు తెలిసింది. ఎన్నికలకు ముందే రిజర్వేషన్ ప్రక్రియ పూర్తికి కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్ ఈసీ) ఇప్పటికే ఎన్నికల సన్నాహాల్లో తలమునకలై ఉన్నది. 70,000 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేయడంతోపాటు, ఓటరు జాబితాలు, పోలింగ్‌స్టేషన్ల వివరాలను ఖరారు చేసినట్టు తెలిసింది. రాష్ట్రంలో 12,815 గ్రామ పంచాయతీలు, 1.14 లక్షల వార్డులతోపాటు 538 జడ్పీటీసీ, 5,817 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది.

# ప్రైవేటు స్కూల్ కాలేజీలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి

మహబూబ్నగర్,ప్రజా స్వేచ్ఛ



పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు. అధిక ఫీజులతో విద్యార్థుల తల్లి తండ్రుల పై ఫీజుల మోత. మహబూబ్ నగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో. నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు మాట్లాడుతూ తమ పిల్లలను కార్పోరేట్ విద్యను చదివించి మంచి ప్రయోజకులను చేయాలని ప్రవేట్ కాలేజీ. స్కూళ్లలో. జైన్ చేపిస్తే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ విద్యను వ్యాపారంగా మార్చుకున్నారు అంతే కాకుండా హైకోర్టు ఆదేశాలను ఉల్లంగించడంతోపాటు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి ప్రైవేటు విద్యాసంస్థలలో బుక్స్. టై .బెల్టులు స్వయంగా విద్యార్థులకు విక్రయిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు ప్రైవేటు విద్యాసంస్థల యజమానిపై రాష్ట్ర ప్రభుత్వం. ఇంటర్మీడియట్ విద్య అధికారి. డిఇఓ సంబంధిత అధికారులు ప్రతి కాలేజీలలో స్కూళ్లలో తనిఖీలు చేసి ఫీజులు బుక్స్ టై బెల్టులు విద్యాసంస్థల యాజమాన్యం విక్రయించకుండా కఠినంగా చర్యలు తీసుకొని. ఫీజుల కోసం అధిక విద్యార్థుల అడ్మిషన్ చేసి విద్యాసంస్థలలో అరకొర మౌలిక వసతులు కల్పించడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బుక్స్ టై బెల్టులు కొందరు ప్రైవేటు బుక్ సెంటర్ల ఓనర్ తో కుమ్మక్కై అధిక లాభాలకు విక్రయిస్తున్నారు. మన దేశంలో కుల మత ధనిక పేద తేడా లేకుండా అందరికీ సమాన నాణ్యమైన విద్య అందించి ప్రభుత్వ విద్య సంస్థలను అభివృద్ధి చేయాలంటే. ప్రైవేటు విద్యాసంస్థలను రద్దు చేయాలి. ఆ దిశగా పాలకవర్గాలు ఆలోచించి చర్యలు తీసుకోవాలని మాలల చైతన్య సమితి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో. పత్తి యాదయ్య మంత్రి వెంకట్రాములు గాజుల యాదగిరి ఇమ్మడి సైదులు నరసింహ నిరంజన్ కృష్ణయ్య చెన్నయ్య కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికల ఏకగ్రీవం

**అధ్యక్షులుగా ఎం నరేందర్**

మహబూబ్నగర్,ప్రజా స్వేచ్ఛ



ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షునిగా ఏ.నరేందర్ ఏకగ్రీవ ఎన్నిక ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ మహబూబ్ నగర్ జిల్లా కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా ఏ.నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ మహబూబ్ నగర్ జిల్లా కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా కార్యవర్గ సభ్యులు నుండి ఒక్కరే నామినేషన్ వేయడం తో ఏ నరేందర్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా పి. రఘురాం,కార్యదర్శిగా తిరుమల గిరి రామకృష్ణ,కోశాధికారిగా టి. రాజ శేఖర్,డైరెక్టర్ లుగా ఎల్లమ్మ,జి.అన్నపూర్ణ,భాగ్యలక్ష్మి, కె.మౌనిక, జి.రాజు లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి,సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.రాజ శేఖర్ ప్రకటించారు.9 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నికకు(ఓపెన్ – 6,మహిళలు – 2,ఎస్.సి,ఎస్. టి రిజర్వ్ – 1) జూన్ 17 నుండి 19 వరకు నామినేషన్ లు స్వీకరించారు.జూన్ 20 న నామినేషన్ పత్రాల పరిశీలన చేశారు.జూన్ 21 న నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం 9 స్థానాలకు 9 మంది నామినేషన్ లు ఆమోదం తెలుపుతూ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక ప్రకటించారు. జూన్ 23 న కార్యవర్గ సభ్యుల నుండి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి పదవులకు ఎన్నిక నిర్వహణకు సమావేశం జరిపి నామినేషన్ స్వీకరించగా ఒక్కొక్క స్థానానికి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడం తో వారు ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.22జూన్ 2030 వరకు 5 సం.లు పదవీ కాలం కొనసాగుతారు.ఎన్నికైన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను పలువురు ఉద్యోగులు

# మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం




మేళ్లచెరువు,ప్రజా స్వేచ్ఛ

మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని నల్లచెరువు ఎస్ఐ పరమేష్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ అధ్వర్యంలో మండల పరిధిలోని వేపులమాదారం గ్రామంలో డ్రగ్స్ నివారణ పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై పరమేష్ మాట్లాడుతూ యువత చాలావరకు గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో ప్రభుత్వ ఉత్తర్వులు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన యువత వారి బంగారు భవిష్యత్తును నాశన చేసుకుంటున్నారు, యువత ను డ్రగ్స్ బారి ను ది మనం కాపాడుకోవాలని కోరారు. యువ్త ఎవరైనా అలవాటు పడితే దీనిపై సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే,ఎంపీ సహకారంతో అభివృద్ధి జరగాలి

**మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్**



ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ప్రజా స్వేచ్ఛ

ఇల్లందు ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ బలరాం నాయక్ కృషితో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి జరగాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ తెలిపారు... ఇల్లందులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫారెస్ట్ గ్రౌండ్ న్యాయస్థానం నిర్మాణానికి కాకుండా ఏజెన్సీ ప్రాంతమైన ఇక్కడ క్రీడాకారుల కోసం స్థానిక యువత విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు వినియోగం అయ్యేలా చూడాలన్నారు. తమ హయాంలో 120 కోట్ల అభివృద్ధి పనులు తీసుకువచ్చి ఇల్లందు పట్టణ అభివృద్ధికి కృషి చేశామన్నారు. 373 జీవో అనుసంధానం చేసి జీవో 224 ప్రకారం పట్టణంలో 2024 వరకు నిర్మాణాలు నిర్మించుకున్న వారికి లోన్లు వచ్చేలా ఇవ్వాలన్నారు. సింగరేణి సంస్థ మూతబడిన గనులను మట్టితో నింపి భవిష్యత్తు అవసరాలకు వినియోగం అయ్యేలా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేసుకునేలా మున్సిపాలిటీకి అప్పగించాలన్నారుపట్టణ పరిధిని పెంచేలా విస్తరణ జరిగేలా సర్వే జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శశి కుమార్, రాజేందర్, రమేష్, సతీష్, లక్ష్మణ్, విగ్ని, మున్ ఆఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షులు కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా ఇండ్ల సునీల్**

వరంగల్ :-ప్రజా స్వేచ్ఛ



చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులుగా తుమ్మేటి సుభాష్, ప్రధాన కార్యదర్శిగా మెండే విజేందర్, కోశాధికారిగా కస్తూరి వీరన్న, క్యాషియర్ గా పిల్లల వీరన్న, సలహాదారులుగా రొట్టె జంపయ్య, సముద్రాల సుధాకర్, నూనె భాస్కర్, నూనె సాంబయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు,నూనె శ్రీను, నూనె వాసుదేవ్ మరియు కార్యవర్గ సభ్యులు నూనె దామోదర్, పోలిశెట్టి సతీష్ మెండే స్వామి,మద్రి సురేష్, గందే నాగులు, ఆకుల మహేష్ ,నూనె నాగరాజు, పోలిశెట్టి దేవేందర్ లను గౌరవ అధ్యక్షులుగా సముద్రాల బిక్షపతిని ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## అవినీతి పరుడిని మళ్లీ విధుల్లో చేర్చుకోవడం న్యాయమేనా?

**సుప్రీంకోర్టు సూటి ప్రశ్న**



ప్రజా స్వేచ్ఛ....
అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయిన ప్రభుత్వ అధికారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవడాన్ని సుప్రీం కోర్టు తప్పుపట్టింది....
అవినీతి కేసులో దోషిగా తేలిన ప్రభుత్వ ఉద్యోగులు నిర్దోషిగా నిరూపితమయ్యే వరకూ తిరిగి సర్వీసులోకి అనుమతించరాదని గురువారం ఇచ్చిన ఓ తీర్పులో పేర్కొంది... ఇలాంటి వారిని మళ్లీ డ్యూటీలోకి చేర్చుకుంటే ప్రజల విశ్వాసం దెబ్బ తింటుందని జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ప్రసన్న బి.వరలేలతో కూడిన ధర్మాసనం పేర్కొంది... లంచం కేసులో దోషిగా తేలిన రైల్వే ఇన్‌స్పెక్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది..!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# నకిరేకల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ





శాలిగౌరారం ,ప్రజా స్వేచ్ఛ...
ఆదివారంనాడు నకిరేకల్ నియోజకవర్గం లో ఇందిర గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, అనంతరం భారీ సంఖ్యలో మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూర్కైన 3500 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈకార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నేలికంటి సత్యం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ నియోజకవర్గ ప్రజాప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ**

ఆనాడు 10 సంవత్సరాల్లో ఒక ఇల్లు కూడా పేదోళ్లకు ఇవ్వలేదు నాటి ప్రభుత్వం కేవలం ఎన్నికల అప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇస్తాం అని మాయ మాటలు చెప్పారు తప్పితే ఎక్కడ ఎవరికీ ఇవ్వలేదు
కానీ మన ప్రజా ప్రభుత్వం మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గం కు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేసి ఈరోజు మీకు పత్రాలు అందిస్తున్నాము ఇందిరమ్మ ఇల్లు అంటేనే పేదోడి కల ఆ కళను ఈరోజుఈ ప్రభుత్వం నెరవేరుస్తుంది ఇది నిరంతర ప్రక్రియ వచ్చే ముదున్నరు సంవత్సరాల్లో సైతం ప్రతీ ఏడు 3500 ఇండ్ల చొప్పున ఇస్తూ పోతాం అని హామీ ఇస్తున్న8 లక్షల కోట్ల అప్పులు చేశారు గత ప్రభుత్వం..ఏమీ అభివృద్ధి చేయలేదు ప్రభుత్వం నుండి ప్రతీ లబ్ధిదారుడికి ప్రతి సోమవారం నాడు నిధులు జమ చేస్తాం ఆగష్టు 15 తారీఖు నాటికి తెలంగాణ రాష్ట్ర రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం SLBC ప్రాజెక్టు ను ఎందుకు గతంలోనే పూర్తి చేయలేదు నల్గొండ ప్రాంతం తన హక్కుల కోసం పోరాడే ప్రాంతం..కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పుకొని డబ్బులు దోచుకున్నారు పేదలకు 200 యునిట్ ల ఉచిత కరెంట్ ఇస్తున్నాం, 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం, 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ కార్డు.. పరిమితి పెంచినం 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఒక సంవత్సరం లోనే భర్తీ చేశాం
ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతు ను రాజు చేయాలని ఎకారానికి 12 వేలు ఇస్తున్నాం వాసాలమర్రి కి మాజీ ముఖ్యమంత్రి ఫార్ హౌస్ కి దగ్గర ఉంటుంది, ఇండ్లలను కూలగొట్టు కొండి మంచి ఇల్లు మంచి రోడ్లు వేస్తాను అన్నాడు మీ ఎమ్మెల్యే గారు అడిగిన రెండు MRO కార్యాలయాలను ఇప్పుడే మంజూరు చేస్తా అన్నారు

## టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభించిన తెలంగాణ మంత్రి -డాక్టర్ వాకిటి శ్రీహరి




మక్తల్:ప్రజా స్వేచ్ఛ...
హైదరాబాద్ లో తెలంగాణ స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ వారి సహకారంతో ఈ నెల 21నుండి 28 వరకు నిర్వహిస్తున్న ఏ టీ ఎఫ్ అండర్ 14 గ్రేడ్ ఏ (సౌత్ ఆసియా) టెన్నిస్ గవర్నమెంట్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు యువజనల శాఖ మంత్రి వర్యులు డా”వాకిటి శ్రీహరి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ స్టేడియంలో ఒక ప్లేయర్గా రాణించి టీంలో సెలెక్ట్ అయ్యాక,లీక్స్ ఆడి ,రంజీ వరకు ఆడే పరిస్థితి ఎవరికి వస్తుంది అంటే డబ్బు ఉన్నోనికో పెద్దోనికో ఎర్రగా ఉన్నవాళ్ళకో రాదు ఎవరైతే తన జీవితమే ఆట అని అనుకుంటాడో నేను ఆటతోనే రాణించాలని తపన పడాలనే ఆ కసి ఎవరికి ఉంటుందో వాళ్లకు మాత్రమే ఆట వస్తుంది తప్ప ఈ రంగు రూపు వర్ణం ఉన్నవాళ్లకి డబ్బు ఉన్న వాళ్లకి ఆట వస్తుంది అనుకోవడం తప్పు అని అన్నారు

## రైతుగా మారి అరక పట్టి పొలం దున్నిన కలెక్టర్ రాహుల్ రాజ్

**-రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయి**
**కలెక్టర్జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ**
**-జిల్లాలో ఎక్కడ విత్తనాలు ఎరువులు కొరతలేదు**
**-నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు**



టేక్మాల్ ,ప్రజా స్వేచ్ఛ...
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తాండ రైతు విట్టల్ కు సంబంధించిన పత్తి పంటను పరిశీలిస్తూ రైతుతో కలిసి కలుపు తీసే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ పొలం బాట పట్టారు నిత్యం బిజీగా ఉంటూ ఆదివారాలు సెలవు రోజులను చూడకుండా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిని పరిశీలిస్తూ జిల్లాలో సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంలో టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండా మిట్టల్ సంబంధించి పత్తి పంటను పరిశీలించారు.కలెక్టర్ స్వయంగా మిట్టల్ బాగున్నావా మీకు ఎంత పొలం ఉన్నది మీరూ పత్తి పంటను ఎప్పుడు వేశారు. విత్తనాలు ఎక్కడ కొన్నారు, ప్రస్తుతం ఎలాగ ఉన్నది పత్తిలో చీడపీడలు నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, దిగుబడి వివరాలు అడిగిన కలెక్టర్. ప్రస్తుత వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులు ప్రభావం తెలియజేస్తూ అరక పట్టి. పొలం దున్నేరు. స్వయంగా కలెక్టరే వచ్చి పత్తి పంట సాగు వివరాలు తెలుసుకోవడంతో మిట్టల్ రైతు ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సరిపడ విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచామని నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు రైతు భరోసా డబ్బులు
రైతు భరోసా కింద ఆదివారం వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ చేసినట్లు తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సాగు అవసరాలకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## రైతులను ప్రభుత్వమే ఆదుకుంటుంది.

**రాజన్నపేటలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

ఎల్లారెడ్డిపేట,ప్రజా స్వేచ్ఛ...




రైతులను అన్ని రకాలుగా ప్రభుత్వమే ఆదుకుంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు ఈ సందర్భంగా రాజన్నపేట గ్రామంలో ఆదివారం రైతు భరోసా ఇచ్చినందుకు రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట పాలాభిషేకం చేశారు ఇప్పటివరకు జిల్లాలో రైతుల ఖాతాలలో తొమ్మిది ఎకరాల వరకు రైతు భరోసాను వేయడం జరిగిందన్నారు రైతులంతా నాట్లు విసే సమయంలో. రైతు భరోసా డబ్బులు వేయడంతో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు రైతులు పంట పొలాలకు వేసే ఎరువులకు కూడా ఎక్కడ కొరత రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని అన్నారు భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి భూమిని వారి పేరు పైన ఉన్నట్టుగా భూధార్ నంబర్ తో సహా రైతుల చేతికి పాస్ పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు ఇకనుండి రిజిస్ట్రేషన్లు కూడా భూమి యొక్క చుట్టుపక్కల హద్దులతో మ్యాపు ద్వారా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సాహెబ్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి గంట బుచ్చగౌడ్ నారాయణరెడ్డి రెండే శ్రీనివాస్ భూపాల్ రెడ్డి బాపురెడ్డి. బాల్ రెడ్డి ముక్క శంకర్ నర్సింలు సురేందర్ రైతులు పాల్గొన్నారు

## కులం పేరుతో దూషించిన వారిపై.. అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

**-మోతుకుల గూడెం బాధితుడికి జరిగిన సంఘటనపై**
**-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ మండిపాటు**
**ఫిర్యాదు చేసి 20 రోజులు కావస్తున్నా**
**-పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేయకపోవడం ఏమిటని ఆగ్రహం**
**-ఎంతటి వారైనా చట్టం ముందు దోషులేనని స్పష్టం**
**-నిధితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలి**
**-ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ**

రంగారెడ్డి జిల్లా,ప్రజా స్వేచ్ఛ...
రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోతుకుల గూడెం గ్రామానికి చెందిన దళిత వ్యక్తి మాజీ తాజా సర్పంచ్ కుమారుడు వానరాశి నర్సింలును కులం పేరుతో దూషించి అవమానపరిచిన వ్యక్తులపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా ఇంకా గ్రామాల్లో దళితులపై దాడులు జరుగుతుండడం కులం పేరుతో దూషించడం బాధాకరమని అన్నారు. రెవెన్యూ సదస్సు లో అధికారుల , గ్రామస్థుల సాక్షిగా నర్సింలును బహిరంగంగా కులం పేరుతో దూషిస్తూ అవమానపరిస్తే ఫిర్యాదు తీసుకున్న పోలీసులు 20 రోజులు గడుస్తున్నా అట్రాసిటీ కేసు నమోదు చేయకుండా ఉండడం పట్ల పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు పనిచేస్తుంది అన్యాయం జరిగిన వారి పక్షాన అని గుర్తు చేశారు. రాజకీయ నాయకుల కనుసైగల్లో పనిచేస్తూ



బాధితులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కులం పేరుతో దూషించి దాడికి యత్నించిన నిందితులు అరెస్టు కాకుండా యథేచ్ఛగా బయట తిరుగుతున్నారంటే వారికి పోలీసులు ఎంతగా సహకరిస్తున్నారో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన పోలీసులు వెంటనే స్పందించి నర్సింలు కు న్యాయం చేయాలని కోరుతూ నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో గ్రామాన్ని సందర్శించి బాధిత నర్సింలు కుటుంబానికి అండగా నిలబడతామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగినా తాను ప్రశ్నిస్తూనే ఉంటానని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ ఈ సందర్భంగా తేల్చి చెప్పారు.

## బిజినెస్

# బెంజ్ కంపెనీ బంపర్ బొనాంజా..

**800 కిలోమీటర్ల మైలేజ్‌తో కొత్త ఈవీ కారు లాంచ్**



ఈ ప్రత్యేక ఈక్యూఎస్ 580 డ్యూయల్ ఎలక్ట్రిక్ మోటార్లతో కూడిన 107.8 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ను ఉపయోగిస్తుంది. ఈ సెటప్ 544 బీహెచ్‌పీ, 858 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఇది ఆల్-వీల్-డ్రైవ్ సిస్టమ్‌ను కలిగి ఉంది. కేవలం 4.3 సెకన్లలో 100 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. ఇది ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 817 కి.మీ.ల రేంజ్‌ను అందిస్తుంది. 7.4 కేడబ్ల్యూ ఏసీ ఛార్జర్ బ్యాటరీని పూర్తిగా ఛార్జ్ చేయడానికి 11 నుంచి 17 గంటల మధ్య సమయం పడుతుంది అయితే 200 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ ఛార్జర్‌తో కేవలం 31 నిమిషాల్లోనే 80 శాతం వరకు చార్జ్ అవుతుంది.ఇది వెనుక సీటు కంఫర్ట్ ప్యాకేజీతో వస్తుంది. మసాజ్ ఫంక్షన్లతో మల్టీ-కాంటూర్ సీట్లు, లంబర్ సపోర్ట్, 38 డిగ్రీల వరకు రిక్లైనింగ్‌ను అందిస్తుంది. ఇది డాష్‌బోర్డ్‌లో ట్రిపుల్ స్క్రీన్ సెటప్‌ను, వెనుక సీటు ఎంటర్టైన్మెంట్ డ్యూయల్ 11.6-అంగుళాల రియర్ డిస్ప్లేలతో పాటు 7-అంగుళాల టాబ్లెట్‌ను పొందుతుంది. ఇది ప్రీమియం నప్పా లెదర్ సీట్లు, డిజైనర్ సీట్‌బెల్ట్ బకిల్స్‌తో ఆకట్టుకుంటుంది.ప్రకాశవంతమైన ఫ్రంట్ గ్రిల్, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, వెనుక వైపు ఫుల్ లైట్ బార్‌ను కలిగి ఉంది. ఈ కారు 5,216 ఎంఎం పొడవు, 2,125 ఎంఎం వెడల్పు, 1,521 ఎంఎం ఎత్తు, 3,210 ఎంఎం వీల్‌బేస్, 124 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్‌తో ఉంటుంది.

# తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా..?

బంగారానికి మళ్లీ రెక్కలు వచ్చేశాయి. ఇరాన్ - ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పెట్టుబడులకు సేఫ్ అయిన బంగారం వైపు ఇన్వెస్టర్లు చూస్తున్నారు. దీంతో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అటు వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే స్థిరంగా కొనసాగుతున్నాయి. వాస్తవానికి పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. జూన్ 22 2025 ఆదివారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర 92,350 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,10,000లుగా ఉంది.



**ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,20,000లుగా ఉంది.

-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,750 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,350లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 లుగా ఉంది.

-ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,900, 22 క్యారెట్ల ధర రూ.92,500 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,10,000లుగా ఉంది.

-ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000లుగా ఉంది.

-చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,20,000 లుగా ఉంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000 లుగా ఉంది.

# ఈవీ స్కూటర్ ధరలు తగ్గించేలా హీరో సూపర్ ప్లాన్..

హీరో మోటోకార్ప్ కంపెనీకు చెందిన విడా జూలై 1, 2025న తన తదుపరి ఎలక్ట్రిక్ స్కూటర్ విడా వీఎక్స్‌ను లాంచ్ చేయనున్నట్లు తెలిపింది. భారతీయులకు తక్కువ ధరకు ఈవీ అందించాలనే ఉద్దేశంతో కంపెనీ ఓ కొత్త ప్రణాళిక వేసింది. హీరో తీసుకొచ్చిన ఈ ప్రణాళికతో భవిష్యత్‌తో ఈవీ వాహన రంగంలో పెను సంచలనాలకు కారణం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అందరూ బ్యాటరీతో సహా ఈవీను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈవీ స్కూటర్ ధర అమాంతం పెరుగుతుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేలా సబ్‌స్క్రిప్షన్ బ్యాటరీ



విధానంతో హీరో ఈవీ కొత్త ప్రణాళికను పరి చేసింది. వీఎక్స్2 ఈవీ బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ప్లాన్‌తో లాంచ్ చేసింది. వినియోగదారులు స్కూటర్‌ను మాత్రమే కొనుగోలు చేసి దాని బ్యాటరీకు మాత్రం సబ్‌స్క్రిప్షన్‌ను చెల్లించాల్సి ఉంటుంది. హీరో తీసుకొచ్చిన ఈ కొత్త ప్రణాళికతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ముందస్తు ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మోడల్ కింద, వినియోగదారులు సౌకర్యవంతమైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. బ్యాటరీ నిర్వహణతో పాటు భర్తీ విషయానికి వస్తే ఆ బాధ్యతలు సబ్‌స్క్రిప్షన్ విధానంలో ఉంటాయి కాబట్టి ధర భారీగా తగ్గుతుంది.

# ఓటములకు తెర.. భారత పురుషుల హాకీ జట్టుకు తొలి గెలుపు

**అంట్వెర్ప్ (బెల్జియం):**
ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ యూరోపియన్ అంచెలో భారత జట్టు వరుస ఓటముల పరంపరకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. ఏడు పరాభవాల తర్వాత భారత జట్టు.. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 4-3తో బెల్జియంపై గెలిచి ఊరట విజయాన్ని దక్కించుకుంది.ఆట చివరి క్వార్టర్‌లో మరో రెండు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా 3-3తో ఉన్న సమంగా ఉన్నప్పటికీ పెనాల్టీ స్ట్రోక్ అవకాశాన్ని భారత సారథి హర్మన్‌ప్రీత్.. గోల్‌గా మలచడంతో మెన్ ఇన్ బ్లూ విజయదరహాసం చేసింది. పురుషుల జట్టు ఓటముల గండాన్ని అధిగమించినా అమ్మాయిలకు మాత్రం ఓటమి తప్పలేదు. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్.. 0-2తో బెల్జియం చేతిలో ఓడి ఆరో పరాభవాన్ని మూటగట్టుకుంది.



## స్పోర్ట్స్

# టీ20 ప్రపంచకప్ ఆడనున్న కెనడా



**ఒంటరియో (కెనడా)**
వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు గాను కెనడా అర్హత సాధించింది. అమెరికా క్వాలిఫయర్స్‌లో భాగంగా ఆ జట్టు.. ఆఖరి మ్యాచ్‌లో బహామస్‌ను ఓడించడమే గాక వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలవడంతో వరల్డ్ కప్ ఆడే అవకాశాన్ని దక్కించుకుంది.కెనడా.. అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా ముగిసిన గత ఎడిషన్‌లోనూ ఆడింది. ఇక 20 దేశాలు పాల్గొనబోయే 2026 ఎడిషన్‌లో ఇప్పటికే భారత్, శ్రీలంకతో పాటు ఆఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, యునైటెడ్ స్టేట్స్, వెస్టిండీస్, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్ అర్హత సాధించగా తాజాగా ఆ జాబితాలో కెనడా చేరింది. మిగిలిన ఏడు జట్లలో రెండింటిని యూరప్ క్వాలిఫయర్ ద్వారా ఎంపిక చేయనుండగా మరో రెండు జట్లను ఆఫ్రికా క్వాలిఫయర్‌లో, మూడింటిని ఆసియా-ఈఏపీ క్వాలిఫయర్స్‌తో భర్తీ చేయనున్నారు.

# పడగొట్టారు.. నిలబడతారా!

**భారత్ ఆధిక్యం 96 పరుగులు**
**ఇంగ్లండ్ 465 ఆలౌట్**
**బుమ్రాకు ఐదు వికెట్లు**
**బ్రూక్ సెంచరీ మిస్**

**హెడింగ్లీ**
భారత్, ఇంగ్లండ్ మధ్య లీడ్స్‌లో జరుగుతున్న తొలి టెస్టు రసవత్తరంగా సాగుతున్నది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టును 465 పరుగులకు ఆలౌట్ చేసిన గిల్ సేన.. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 23.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. తద్వారా మెన్ ఇన్ బ్లూ.. 96 పరుగుల ఆధిక్యాన్ని దక్కించుకుంది. అంతకుముందు హ్యారీ బ్రూక్ (112 బంతుల్లో 99, 11 ఫోర్లు, 2 సిక్సర్లు) తృటిలో శతకం చేజార్చుకోగా జెమీ స్మిత్ (40), క్రిస్ వోక్స్ (38) ఆదుకోవడంతో ఇంగ్లిష్ జట్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 465 రన్స్ చేసింది. భారత ఏస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (5/83) ఐదు వికెట్ల ప్రదర్శనతో సత్తాచాటగా ప్రసిద్ధ్ కృష్ణ (3/128) మూడు కీలక వికెట్లు పడగొట్టాడు.అనంతరం రెండో



ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్‌ఇండియా సైతం దూకుడుగా ఆడుతున్నది. గత ఇన్నింగ్స్‌లో సెంచరీ హీరో యశస్వీ జైస్వాల్ (4) నిరాశపరిచినా కేఎల్ రాహుల్ (47 నాటౌట్), సాయి సుదర్శన్ (30) రెండో వికెట్‌కు 66 పరుగులు జోడించారు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన సాయి.. సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం ఆత్మవిశ్వాసంతో ఆడాడు. కానీ మళ్లీ స్టోక్స్ బౌలింగ్‌లోనే వెనుదిరిగాడు. ప్రస్తుతం క్రీజులో రాహుల్‌తో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (6లి) ఉన్నారు. నాలుగో రోజు తొలి సెషనల్ ఆట కీలకం కానుండటంతో గిల్ సేన ఏంచేస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# 37 ఏళ్ల వయసులోనూ తరగని సోయగం..

## జెనీలియా సీక్రెట్ ఇదేనట..



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్లలో జెనీలియా ఒకరు. అతి తక్కువ సమయంలోనే తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో బొమ్మరిల్లు, నా అల్లుడు, సాంబ, ఆరెంజ్ వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది. అందం, అభినయంతో కుర్రకారును కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ.డైరెక్టర్ శంకర్ తెరకెక్కించిన బాయ్స్ సినిమాతో సినీరంగంలోకి తెరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత తెలుగుతోపాటు హిందీ, తమిళం భాషలలో వరుస ఆఫర్స్ అందుకుంది. అందం.. అద్భుతమైన యాక్టింగ్.. అమాయకత్వంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అందుకే ఇప్పటికీ ఆమెను హాసినీ అని ముద్దుగా పిలుచుకుంటారు ఫ్యాన్స్.అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బాలీవుడ్ హీరో రితేశ్ దేశ్ ముఖ్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది జెనీలియా. వీరికి ఇద్దరు అబ్బాయిలు. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమయ్యింది. పిల్లలు, భర్త అంటూ కుటుంబంతోనే గడిపేసింది. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది.క్రేజీ ఫోటోషూట్లతోపాటు తన ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోస్ సైతం పంచుకుంటుంది. చాలా సంవత్సరాలుగా సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా.. ఇప్పుడిప్పుడే సినీరంగంలోకి రీఎంట్రీ ఇచ్చింది. తాజాగా అమీర్ ఖాన్ సరసన సితారే జమిన్ పర్ సినిమాలో నటించింది. ప్రస్తుతం జెనీలియా వయసు 37 సంవత్సరాలు.ఇప్పటికీ ఏమాత్రం తరగని అందంతో నెటిజన్లను ఆశ్చర్యపరుస్తుంది. ఇటీవల జెనీలియా డైట్ సీక్రెట్ సైతం రివీల్ చేసిన సంగతి తెలిసిందే. నాన్ వెజ్ పూర్తిగా మానేసి.. కేవలం మొక్కల ఆధారిత ఫుడ్ మాత్రమే తీసుకుంటుందట. అలాగే పాల ఉత్పత్తులకు దూరంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది. పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకుంటుందట.




# టీవీలో తండేల్ మూవీ ప్రీమియర్ షో..

## రాజు ఎప్పుడొస్తున్నాడంటే..!

నాగ్ చైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం తండేల్. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి కలయికలో వచ్చిన 'తండేల్'చిత్రాన్ని చందూ మొండేటి తెరకెక్కించగా, ఈ మూవీకి వచ్చిన ఆదరణ అంతా ఇంతా కాదు. ఈ చిత్రం రూ.106 కోట్లకు పైగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాస్ వసూల్ చేసిందని తండేల్ నిర్మాతలు ప్రకటించారు. రూ.70 కోట్లతో ఈ చిత్రాన్ని బన్నీ వాసు నిర్మించారు. గీతా ఆర్ట్స్ అధినేత, టాలీవుడ్ అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పించిన సంగతి తెలిసిందే. లవ్, యాక్షన్, దేశభక్తి మిళితమైన ఈ చిత్రం ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది.థియేటర్ల వద్ద 'తండేల్' మూవీ కలెక్షన్ల ప్రభంజనం సృష్టించగా, అటు ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ఇప్పుడు బుల్లితెర ప్రేక్షకులను కూడా అలరించడానికి సిద్ధంగా ఉంది. జూన్ 29న, 2025న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో టెలివిజన్ ప్రీమియర్ కి రెడీ అయింది. ఈ మేరకు సదరు సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ తమ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.ఈ క్రమంలో చైతన్య, సాయి పల్లవి జంట రెండు తెలుగు రాష్ట్రాల టీవీ ఛానళ్లలో సందడి చేయనున్నారు. ఆదివారం రోజు ఈ జంట ప్రేక్షకులకి మంచి వినోదం పంచనున్నారు. తండేల్ సినిమాలో మ్యూజిక్‌తో పాటు చైతన్య, సాయి పల్లవి నటనకు కూడా విమర్శకుల నుంచి ప్రశంసలు లభించాయి. మొత్తమ్మీద ఈ డీసెంట్ ఎమోషనల్ లవ్ డ్రామా, బలమైన ఎమోషన్స్ అండ్ ఫీల్ గుడ్ సీన్స్ తో సాగుతూ బాగా ఆకట్టుకుంది. డీసెంట్ టేకింగ్ సినిమా స్థాయిని పెంచాయి. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి స్వరాలు అందించారు. సంగీతం కూడా ఎంతగానో ఆకట్టుకుంది. తండేల్ సక్సెస్ తో ఫుల్ జోష్ లో ఉన్న చైతన్య తన తర్వాతి సినిమాను కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. చైతూ కెరీర్లో 24(Nc24) వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ థ్రిల్లర్ గా తెరకెక్కుతోంది. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు వృష కర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు.



# అలా అనుకుంటే విజయం ఖాయం

తన ఇన్‌స్టా ద్వారా అభిమానులకు నాలుగు మంచి మాటలు చెబుతూ ఉంటారు అగ్ర కథానాయిక సమంత. రీసెంట్‌గా తన ఇన్‌స్టా ద్వారా అభిమానులకు ఓ విలువైన సందేశాన్ని పంపారామె. 'ఇతరుల మాటలు పట్టించుకొని ప్రశాంతతను పాడు చేసుకోవద్దు. 'ఏదైతే అది కానీ' అనే ధోరణితో ఉంటే ప్రశాంతత లభించదు. పాజిటివ్‌గా ఆలోచిస్తేనే ప్రశాంతత. దానికి సాధన అవసరం.'నేను చేయాల్సింది..' అనే మాటను 'నేను తప్పకుండా చేసి తీరాల్సిందే..' అనే విధంగా మార్చుకుంటే విజయం మన వెంటే ఉంటుంది. ఆత్మ సంఘర్షణ ఆరోగ్యానికి మంచిది కాదు. మనసు వేగంతో కాదు.. నిశ్చలత్వంతోనే ప్రశాంతంగా ఉంటుంది. మానసిక ఒత్తిళ్లు మన గౌరవానికి అవరోధం కాకూడదు.' అంటూ రాసుకొచ్చింది సమంత.



# డ్యూడ్‌లో కురళ్‌గా

లవ్‌టుడే, డ్రాగన్ చిత్రాల ఫేం ప్రదీప్ రంగనాథన్ కథానాయకుడిగా రూపొందుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'డ్యూడ్'. 'ప్రేమలు'ఫేం మమిత బైజూ కథానాయిక. కీర్తిశ్వరన్ దర్శకుడు. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఆదివారం కథానాయిక మమితా బైజు పుట్టినరోజు సందర్భంగా, ఆమెకు శుభాకాంక్షలు అందిస్తూ..ఇందులో ఆమె పోషిస్తున్న 'కురళ్' పాత్రను పరిచయం చేస్తూ ఓ స్పెషల్ పోస్టర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. బ్యూటీ అడ్ చార్మ్‌తో యువతను ఆకట్టుకునేలా ఈ పోస్టర్‌లో మమిత బైజు కనిపిస్తున్నారు. శరత్‌కుమార్, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నికేత్ బొమ్మి, సంగీతం: సాయి అభ్యంకర్.




# పెద్ది పవర్‌ఫుల్ మూమెంట్

అగ్రహీరో రామ్‌చరణ్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ప్రస్తుతం భారీ యాక్షన్ నైట్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా డీవోపీ రత్నవేలు 'పెద్ది' సెట్స్ నుంచి పవర్‌ఫుల్ మూమెంట్‌ను షేర్ చేశారు. గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తో భారీ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నట్టు సోషల్ మీడియాలోని తన వ్యక్తిగత ఖాతా ద్వారా ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన షేర్ చేసిన స్టిల్‌లో రామ్‌చరణ్ ఇంటెన్స్, అండ్ బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్టిల్ ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహ్మాన్, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492